News Daily
ఎడిటర్ :
B. ఉపేందర్
cknews7484@gmail.com
Visit in :
www.cknewstv.in

# CK NEWS
చంద్రకాంత్
తెలుగు దినపత్రిక

Website
cknewstv.in

సంపుటి : 05 | సంచిక :5 | ఖమ్మం | గురువారం ఫిబ్రవరి 19, 2026 | CK NEWS | పేజీలు : 08

Hyderabad, Karimnagar, Khammam, Nalgonda, Nizamabad, Warangal, Mahabubnagar. Rangareddy, Medak, Adilabad




## యూట్యూబ్ సేవలకు అంతరాయం..

- ప్రపంచవ్యాప్తంగా యూట్యూబ్ సేవలకు అంతరాయం
- భారత్, యూకే, అమెరికాలో సమస్యలు ఎదుర్కొన్న యూజర్లు
- యాప్, వీడియో స్ట్రీమింగ్‌లో ఇబ్బందులంటూ ఫిర్యాదులు
- సమస్యను పరిశీలిస్తున్నామని తెలిపిన యూట్యూబ్
- అంతరాయానికి కారణంపై ఇంకా స్పష్టతనివ్వని సంస్థ

ప్రముఖ వీడియో స్ట్రీమింగ్ ప్లాట్‌ఫామ్ యూట్యూబ్ సేవలకు ప్రపంచవ్యాప్తంగా అంతరాయం కలిగింది. బుధవారం ఉదయం భారత్, అమెరికా, యూకే సహా పలు దేశాల్లోని యూజర్లు యూట్యూబ్ యాక్సెస్ చేయడంలో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు. యాప్‌ను ఓపెన్ చేయగానే "సమ్‌థింగ్ వెంట్ రాంగ్" అనే ఎర్రర్ మెసేజ్ కనిపించడంతో చాలామంది ఆందోళనకు గురయ్యారు. ఆన్‌లైన్ సేవల పనితీరును పర్యవేక్షించే 'డౌన్‌డిటెక్టర్' ప్రకారం అమెరికాలో దాదాపు 3.20 లక్షల మందికి పైగా యూజర్లు ఈ సమస్యపై

- మిగతా2లో



# భవిష్యత్.. గ్రీన్ ఎనర్జీదే

- 2034 నాటికి నెట్ జీరో సిటీగా హైదరాబాద్
- సోలార్, గ్రీన్ పవరు ప్రాధాన్యం
- 30 లక్షల పంప్ సెట్లు,
- 50 లక్షల గృహాలకు ఉచిత విద్యుత్
- కోర్ అర్బన్ రీజియన్లో పరిశ్రమలు ఉండవు
- త్రీ ట్రిలియన్ డాలర్
- ఎకానమీగా తీర్చిదిద్దడమే లక్ష్యం : సీఎం రేవంత్

తెలంగాణ రాష్ట్రాన్ని నెట్ జీరో స్టేట్ గా తీర్చిదిద్దుతామన్నారు సీఎం రేవంత్ రెడ్డి .అందులో భాగంగానే క్యూర్, ప్యూర్, రేర్ అభివృద్ధి నమూనాను తీసుకొచ్చామన్నారు. పట్టణాభివృద్ధిలో తెలంగాణను దేశానికే ఆదర్శంగా తీర్చిదిద్దుతామన్నారు సీఎం. తెలంగాణలో గ్రీన్ ఎనర్జీకి ప్రాధాన్యతనిస్తున్నామన్నారు. రాష్ట్రంలో 30 లక్షలకు పైగా పంప్ సెట్లు, 50లక్షల ఇండ్లకు ఉచిత విద్యుత్ అందిస్తున్నామన్నారు. బొగ్గు, సాంప్రదాయ ఇంధన వనరుల నుంచి సోలార్, గ్రీన్ ఎనర్జీ వైపు మార్చడమే లక్ష్యంగా పనిచేస్తున్నామన్నారు. కాలుష్య నియంత్రణ, రీసైక్లింగ్, స్థిర శక్తి ఉత్పత్తి పద్ధతులపై నిరంతరం పరిశోధనలు కొనసాగిస్తున్నామని సీఎం చెప్పారు. 2034 నాటికి హైదరాబాద్‌ను నెట్ జీరో నగరంగా తీర్చిదిద్దడమే లక్ష్యమన్నారు సీఎం రేవంత్ రెడ్డి.

- మిగతా2లో




## బాల్క సుమన్‌కు 14 రోజుల రిమాండ్

- బాల్క సుమన్‌కు రిమాండ్
- 14 రోజుల జ్యుడీషియల్ రిమాండ్ విధించిన మంచిర్యాల కోర్టు
- సుమన్‌తో పాటు మరో ముగ్గురిని కూడా జైలుకు తరలింపు
- క్యాతనపల్లి మున్సిపల్ ఛైర్మన్ ఎన్నికల సందర్భంగా జరిగిన ఘటన

మంచిర్యాల జిల్లాలో తీవ్ర ఉద్రిక్తతలకు దారితీసిన ఘటనలకు సంబంధించి బీఆర్ఎస్ నేత, మాజీ ఎమ్మెల్యే బాల్క సుమన్‌కు మంచిర్యాల మేజిస్ట్రేట్ కోర్టు 14 రోజుల జ్యుడీషియల్ రిమాండ్ విధించింది. ఆయనతో పాటు మరో ముగ్గురికి కూడా కోర్టు రిమాండ్ ఆదేశాలు జారీ చేసింది. మంత్రి వివేక్ వెంకటస్వామి కాన్వాయ్‌పై దాడి, పోలీసుల

- మిగతా2లో



## మానవ సేవే పరమావధిగా ఇస్కాన్ ప్రయాణం

### కేంద్ర హోంమంత్రి అమిత్‌షా

**మాయాపుర్:** సనాతన ధర్మ విలువలను ప్రపంచ దేశాలకు చేరవేయడంలో ఇస్కాన్ సంస్థ కీలకంగా పనిచేస్తోందని కేంద్ర హోం మంత్రి అమిత్ షా అన్నారు. క్షేత్ర స్థాయిలో వివిధ కార్యక్రమాలను నిర్వహిస్తూ మానవ సేవే పరమావధిగా ముందుకు వెళుతోందని కొనియాడారు. పశ్చిమ బెంగాల్‌లో పర్యటిస్తున్న ఆయన.. నదియా జిల్లా మాయాపుర్ లోని ఇస్కాన్ ప్రధాన కార్యాలయంలో నిర్వహించిన భక్తి సిద్ధాంత సరస్వతి ఠాకుర్ 152వ జయంత్యుత్సవాల్లో పాల్గొన్నారు. కార్యక్రమంలో మాట్లాడుతూ.. తాను ఇక్కడకు ప్రభుత్వ ప్రతినిధిగా రాలేదని.. చైతన్య మహాప్రభు భక్తునిగా

- మిగతా2లో

## పేదలకు చౌకగా ఔషధాలు

- ఆ లక్ష్యంతోనే పరిశోధన, ఆవిష్కరణలకు పెద్దపీట
- 2030 నాటికి రాష్ట్రంలో లైఫ్ సైన్సెస్ రంగం భారీగా విస్తరణ
- బయో ఆసియా సదస్సు ముగింపు వేదికపై మంత్రి శ్రీధర్‌బాబు



"ఏఐ, డేటా సెంటర్లకు మౌలిక సదుపాయాలు కల్పించడానికి మా ప్రభుత్వం అధిక ప్రాధాన్యమిస్తోంది. తక్కువ ఖర్చుతో ఔషధాల అభివృద్ధిని ప్రోత్సహిస్తున్నాం. తద్వారా నిరుపేదలకు చౌకగా ప్రాణాధార మందులను అందించాలన్నదే మా ప్రభుత్వ లక్ష్యం. అందుకే జీవశాస్త్ర రంగంలో పరిశోధన, ఆవిష్కరణలకు పెద్దపీట వేస్తున్నాం" అని ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు తెలిపారు. "ప్రతి పౌరుడి ఆరోగ్య ప్రొఫైల్ రూపొందించడం, రాష్ట్రస్థాయి బయోబ్యాంక్ ఏర్పాటు, గ్రామాల వరకూ ఫైబర్ కనెక్టివిటీ కల్పించడం వంటి చర్యలు చేపడుతున్నాం. ఫలితంగా దూరప్రాంతాల్లో ఉన్న ప్రజలు

- మిగతా2లో

## బుద్ధుడు, అంబేడ్కర్‌ల ఆలోచనలతో సమస్యలకు పరిష్కారం



బుద్ధుడు, అంబేడ్కర్‌ల ఆలోచనలు సకల సమస్యలకు పరిష్కారాలు చూపుతాయని, వారు దార్శనికతతో చూపిన మార్గంలోనే తమ ప్రభుత్వ పాలన కొనసాగుతోందని ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క అన్నారు. విశ్వశాంతిని కాంక్షిస్తూ గగన్ మాలిక్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో కర్ణాటకలోని కలబురిగి నుంచి నాగార్జునసాగర్‌లోని బుద్ధవనం

- మిగతా2లో

## భారత్, ఈయూ ఒప్పందంతో స్వర్ణ యుగానికి నాంది

రక్షణ, టెక్నాలజీ రంగాల్లో స్పెయిన్‌తో బంధం మరింత బలోపేతం

రెట్టింపు వాణిజ్యానికి భారత్, ఫిన్లాండ్ అంగీకారం

7 దేశాల అధినేతలు, ఇద్దరు సీఈవోలతో మోదీ భేటీ

ప్రపంచ దేశాల నేతలకు స్వాగతం పలికి, విందు ఇచ్చిన ప్రధాని



దిల్లీ: భారత్, ఐరోపా కూటమి (ఈయూ) మధ్య కుదిరిన స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందంతో (ఎఫ్‌టీఏ) స్వర్ణ యుగానికి నాంది పలికామని ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ పేర్కొన్నారు. భారత్‌తోపాటు ఈయూలోని దేశాలకు ఇది ఎంతో మేలు చేయనుందని వెల్లడించారు. ఏఐ ఇంపాక్ట్ సమిట్‌లో పాల్గొనేందుకు భారత్‌కు వచ్చిన దేశాధినేతల్లో ఏడుగురితో బుధవారం దిల్లీలో ఆయన సమావేశమయ్యారు. ద్వైపాక్షిక అంశాలపై

- మిగతా2లో

## రాజ్యసభ ఎన్నికల షెడ్యూల్ విడుదల..

### 37 రాజ్యసభ స్థానాలకు మార్చి 16న ఎన్నికలు

### ఈ నెల 26న నోటిఫికేషన్ విడుదల చేయనున్న ఈసీ

### తెలంగాణ నుంచి 2 సీట్లకు..

దిల్లీ: వచ్చే ఏప్రిల్‌లో ఖాళీ కానున్న 37 రాజ్యసభ స్థానాలను భర్తీ చేసేందుకు మార్చి 16న ఎన్నికలు జరగనున్నాయి. ఈ మేరకు ద్వైవార్షిక ఎన్నికల కోసం ఎన్నికల సంఘం (ఈసీ) బుధవారం షెడ్యూలు ప్రకటించింది. ఈ నెల 26న సంబంధిత ఎన్నికల నోటిఫికేషన్‌ను విడుదల చేస్తామని.. వచ్చే నెల 16న పోలింగ్ నిర్వహించి,

- మిగతా2లో




## ఏఐ ఎక్స్‌పోలో చైనా రోబో వివాదం

### వెంటనే స్టాల్‌ను ఖాళీ చేయించిన ప్రభుత్వం

### దేశ ప్రతిష్ఠను దెబ్బతీశారన్న రాహుల్ గాంధీ

దిల్లీ: దేశ రాజధానిలో జరుగుతున్న అంతర్జాతీయ ఏఐ ఎక్స్‌పోలో ఓ ప్రైవేటు విశ్వవిద్యాలయం చేసిన తప్పిదం తీవ్ర వివాదానికి దారి తీసింది. చైనాలో తయారైన ఓ రోబో డాగ్‌ను తామే తయారు చేశామని ఆ విశ్వవిద్యాలయ ప్రతినిధి ప్రకటించడం వివాదానికి కారణమైంది. వెంటనే స్పందించిన కేంద్ర ప్రభుత్వం ఎక్స్‌పో నుంచి ఆ విశ్వవిద్యాలయ స్టాల్‌ను తొలగించింది. నొయిడాకు చెందిన గల్గోటియాస్ వర్సిటీ ఏఐ ఎక్స్‌పోలో ఒక స్టాల్‌ను ఏర్పాటు చేసింది. అందులో ఒక రోబో

- మిగతా2లో



# పేదలకు చౌకగా ఔషధాలు

- **మొదటి పేజి తరువాయి**

కూడా నగర వైద్యులను తక్షణమే సంప్రదించగలిగేలా డిజిటల్ హెల్త్ వ్యవస్థను బలోపేతం చేస్తున్నాం" అని మంత్రి పేర్కొన్నారు. హైదరాబాద్‌లోని హైటెక్స్‌లో రెండు రోజుల పాటు కొనసాగిన 'బయో ఆసియా 2026' 23వ అంతర్జాతీయ సదస్సు బుధవారం ఘనంగా ముగిసింది. ముగింపు వేడుకల్లో మంత్రి శ్రీధర్‌బాబు ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రసంగించారు. అంతకుముందు 'తెలంగాణ రైజింగ్ 2047: బిల్డింగ్ ఏ వరల్డ్ క్లాస్ లైఫ్ సైన్సెస్ ఎకో సిస్టం' పేరిట నిర్వహించిన చర్చాగోష్ఠిలోనూ మంత్రి మాట్లాడారు. "తెలంగాణకు ఐటీ, లైఫ్ సైన్సెస్ రంగాలు రెండూ ఉండడం ప్రత్యేకత. హైదరాబాద్‌లోని ప్రపంచ స్థాయి పరిశోధన కేంద్రాలు, జీనోమ్‌వ్యాలీ వంటి క్లస్టర్లు రాష్ట్రానికి భారీ ప్రయోజనాలను కలిగిస్తున్నాయి. ఈ రెండు రంగాల కలయిక ద్వారా 2030 నాటికి లైఫ్ సైన్సెస్ రంగాన్ని రాష్ట్రంలో భారీగా విస్తరించడానికి పక్కా ప్రణాళికలు రూపొందించాం" అని మంత్రి స్పష్టం చేశారు.

శ్రీధర్‌బాబు మాట్లాడుతూ.. "తెలంగాణను గ్లోబల్ లైఫ్ సైన్సెస్ పవర్‌హౌస్‌గా మార్చాలన్నదే మా ప్రభుత్వ సంకల్పం. ఈ రంగంలో కేవలం రెండేళ్లలోనే (డిసెంబరు 2023– జనవరి 2026) రూ.73,360 కోట్ల పెట్టుబడులను ఆకర్షించి.. లక్ష ఉద్యోగాలు సృష్టించాం. దేశ జీడీపీలో తెలంగాణ వాటాను 10 శాతానికి పెంచాలనే లక్ష్యంతో.. ప్రజలు, నిపుణుల భాగస్వామ్యంతో 'తెలంగాణ రైజింగ్ విజన్ 2047'కు శ్రీకారం చుట్టాం. 2047 నాటికి రాష్ట్ర ఆర్థిక వ్యవస్థను 3 ట్రిలియన్ డాలర్లకు చేర్చాలనే లక్ష్య సాధనలో కీలకపాత్ర పోషించేలా లైఫ్ సైన్సెస్ రంగం ఎకో సిస్టంను మరింత బలోపేతం చేసేందుకు సమగ్ర ప్రణాళికలు అమలు చేస్తున్నాం. తెలంగాణ నెక్స్ట్–జెన్ లైఫ్ సైన్సెస్ పాలసీ(2026– 2030), తెలంగాణ లైఫ్ సైన్సెస్ స్కూల్, వన్ బయో ఇంక్యుబేటర్, జీనోమ్ వ్యాలీ విస్తరణ, ఫార్మా విలేజెస్ వంటివి తీసుకొచ్చాం. ప్రపంచస్థాయి మౌలిక సదుపాయాలు, అంతర్జాతీయ భాగస్వామ్యం, నైపుణ్యం కలిగిన మానవ వనరుల తయారీకి శ్రీకారం చుట్టాం. రాష్ట్రంలో ప్రస్తుతం రెండువేలకు పైగా లైఫ్ సైన్సెస్ సంస్థలు కార్యకలాపాలు నిర్వహిస్తున్నాయి. జాతీయ ఫార్మా ఉత్పత్తుల్లో మూడో వంతు, ఎగుమతుల్లో అయిదో వంతు వాటా తెలంగాణదే కావడం మనకు గర్వకారణం. లైఫ్ సైన్సెస్ రంగంలో రాబోయే రోజుల్లో ఎదురయ్యే సవాళ్లు, అనుసరించాల్సిన వ్యూహాలపై బ్రిటన్, న్యూజిలాండ్, దక్షిణ కొరియా, ఆస్ట్రేలియా, జపాన్, యూకే తదితర దేశాల నిపుణులతో నిర్వహించిన ప్రత్యేక రౌండ్ టేబుల్ సమావేశాలు తెలంగాణ బ్రాండ్ మరింత విశ్వవ్యాప్తమయ్యేందుకు దోహదం చేస్తాయి. లైఫ్ సైన్సెస్ రంగాన్ని మా ప్రభుత్వం కేవలం వ్యాపారంగా మాత్రమే చూడటం లేదు. ఒక సామాజిక బాధ్యతగా చూస్తున్నాం. అన్ని రకాలుగా పారిశ్రామికాభివృద్ధికి అనుకూలంగా ఉన్న ఈ రాష్ట్రంలో పెట్టుబడులు పెట్టి.. రైజింగ్ తెలంగాణలో భాగస్వాములు కావాలి" అని పారిశ్రామికవేత్తలకు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో ఐటీ, పరిశ్రమల శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి సంజయ్ కుమార్, మాజీ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి బీపీ ఆచార్య, బైరాక్ ఎండీ డా.జితేంద్ర కుమార్, తెలంగాణ లైఫ్ సైన్సెస్ డైరెక్టర్ శక్తినాగప్పన్ తదితరులు పాల్గొన్నారు.

## బుద్ధుడు, అంబేడ్కర్‌ల ఆలోచనలతో సమస్యలకు పరిష్కారం

- **మొదటి పేజి తరువాయి**

వరకు థాయ్‌లాండ్, భారతీయ బౌద్ధ భిక్షువులు చేపట్టిన '3వ దమ్మ పాదయాత్ర' మార్చి 1 నాటికి బుద్ధవనానికి చేరుతుంది. ఇందులో భాగంగా బుధవారం హైదరాబాద్ వచ్చారు. నెక్లెస్ రోడ్డులోని అంబేడ్కర్ స్మృతివనాన్ని ఈ బృంద సభ్యులు సందర్శించి ప్రత్యేక ప్రార్థనలు చేశారు. కార్యక్రమంలో మంత్రి వివేక్ వెంకటస్వామి తదితరులు మాట్లాడారు. అనంతరం భిక్షువుల బృందం హుస్సేన్‌సాగర్‌లోని బుద్ధుడి విగ్రహాన్ని దర్శించుకున్నారు. బుద్ధవనం ప్రాజెక్ట్ ఓఎస్డీ మల్లేపల్లి లక్ష్మయ్య, ప్రభుత్వ మాజీ ప్రధాన కార్యదర్శి కాకి మాధవరావు, గగన్ మాలిక్ ఫౌండేషన్ నిర్వాహకుడు సినీ నటుడు గగన్ మాలిక్, కోదండరాం, సీనియర్ సంపాదకుడు రామచంద్రమూర్తి తదితరులు పాల్గొన్నారు.

## బాల్క సుమన్‌కు 14 రోజుల రిమాండ్

- **మొదటి పేజి తరువాయి**

విధులకు ఆటంకం కలిగించారన్న ఆరోపణలతో మంగళవారం రాత్రి ఆయనపై కేసు నమోదైంది. దాంతో పోలీసులు ఆయనను అరెస్ట్ చేసి, కోర్టులో హాజరుపర్చారు. వివరాల్లోకి వెళితే, మంచిర్యాల జిల్లా క్యాతనపల్లి మున్సిపాలిటీ ఛైర్మన్, వైస్ ఛైర్మన్ ఎన్నికల సందర్భంగా మంగళవారం ఉద్రిక్త వాతావరణం చోటుచేసుకుంది. ఎక్స్ అఫీషియో సభ్యునిగా ఓటు హక్కు వినియోగించుకోవడానికి వచ్చిన రాష్ట్ర మంత్రి వివేక్ వెంకటస్వామి, పెద్దపల్లి ఎంపీ వంశీ కృష్ణ కాన్వాయ్‌ను బీఆర్ఎస్ శ్రేణులు అడ్డుకున్నాయి. ఈ క్రమంలో జరిగిన తోపులాటలో మంత్రి కాన్వాయ్‌పై రాళ్లదాడి జరిగింది. ఈ ఘటనలో మంత్రి ప్రయాణిస్తున్న కారు అద్దాలు ధ్వంసమయ్యాయి.

ఈ దాడికి బాల్క సుమన్ నాయకత్వం వహించారని, పోలీసుల బారికేడ్లను స్వయంగా ఆయనే మంత్రి కాన్వాయ్‌పైకి విసిరారని ఆరోపణలు వచ్చాయి. దీనికి సంబంధించిన వీడియో ఫుటేజీలు కూడా వెలుగులోకి వచ్చాయి. ఈ ఘటనపై మంత్రి వివేక్ తీవ్రంగా స్పందించారు. బాల్క సుమన్ గూండాలతో తనపై హత్యాయత్నం చేయించారని ఆరోపిస్తూ ప్రెస్ మీట్ నిర్వహించారు. ఈ పరిణామాల నేపథ్యంలో, పోలీసుల విధులకు ఆటంకం కలిగించారని, దాడికి పాల్పడ్డారని శ్రీరాంపూర్ పోలీస్ స్టేషన్‌లో ఎస్ఐ ఫిర్యాదు మేరకు బాల్క సుమన్‌తో పాటు మరికొందరిపై కేసు నమోదు చేశారు. ఈ కేసు ఆధారంగానే ఆయన్ను అరెస్ట్ చేసి కోర్టుకు తరలించగా, న్యాయమూర్తి 14 రోజుల రిమాండ్ విధించారు. ఈ ఘటనతో మంచిర్యాల జిల్లాలో రాజకీయ వాతావరణం మరింత వేడెక్కింది. గొడవల కారణంగా క్యాతనపల్లి మున్సిపల్ ఛైర్మన్ ఎన్నికను అధికారులు వాయిదా వేశారు.

## భారత్, ఈయూ ఒప్పందంతో స్వర్ణ యుగానికి నాంది

-**మొదటిపేజీ తరువాయి**

వారితో చర్చించారు. ఇద్దరు సీఈవోలతోనూ మోదీ భేటీ అయ్యారు. 'స్పెయిన్ ప్రభుత్వాధినేత పెడ్రో శాంచెజ్‌తో ఫలవంతమైన చర్చలు జరిగాయి. భారత్, స్పెయిన్ స్నేహానికి మరింత ఊతమిచ్చేలా ఈ చర్చలు సాగాయి. రక్షణ, భద్రత, టెక్నాలజీ రంగాల్లో సహకారంపై చర్చించాం. 2026ను భారత్–స్పెయిన్ సాంస్కృతిక, పర్యాటక, ఏఐ సంవత్సరంగా గుర్తిస్తున్నాం. ఎఫ్‌టీఏవల్ల స్పెయిన్‌తో ఆర్థిక బంధం మరింత బలపడనుంది. రెండు దేశాల ప్రజలకు మరిన్ని అవకాశాలు లభిస్తాయి' అని ప్రధాని మోదీ పేర్కొన్నారు.

'ఏఐ సమిట్‌ను ఏర్పాటు చేసిన ప్రధాని మోదీకి శుభాకాంక్షలు' అని శాంచెజ్ ఎక్స్‌లో పేర్కొన్నారు.

భారత్, స్పెయిన్ సంబంధాలు, వాణిజ్యం, పెట్టుబడులు, టెక్నాలజీ, మౌలిక వసతులు, వాతావరణం, పునరుత్పాదక ఇంధన వనరులు, రక్షణ, భద్రత, అంతరిక్షం, సంస్కృతి, పర్యాటకం, ప్రజల మధ్య సంబంధాలపై ఇద్దరు నేతలూ చర్చలు జరిపారు.

దిల్లీలో ప్రధాని నరేంద్ర మోదీతో భేటీ అయిన సెర్బియా అధ్యక్షుడు అలెగ్జాండర్ ఉసిక్

రూపాంతరీకరణ శక్తిగా ఏఐ ఎదుగుతోందని వారు అభిప్రాయపడ్డారు

ఎఫ్‌టీఏకు మద్దతుగా నిలిచినందుకు ఫిన్లాండ్ ప్రధాని పెటెరి ఆర్పోకు మోదీ కృతజ్ఞతలు తెలిపారు. రెండు దేశాల మధ్య వాణిజ్యాన్ని రెట్టింపు చేసుకోవాలని భేటీ సందర్భంగా ఇద్దరు నేతలు నిర్ణయించారు. 6జీ, ఆవిష్కరణలు, శుద్ధ ఇంధనం, బయో ఇంధనాలు, సర్క్యులర్ ఆర్థిక వ్యవస్థలపై వారి మధ్య చర్చలు జరిగాయి. రక్షణ, తయారీ, ఎరువులు, మౌలిక వసతుల రంగాల్లో మరింతగా సహకరించుకోవాలని ప్రధాని మోదీ, సెర్బియా అధ్యక్షుడు ఉసిక్ నిర్ణయించారు. భారత్ తమకు విశ్వసనీయ భాగస్వామి అని ఉసిక్ వెల్లడించారు.

క్రోయేషియా ప్రధాని ఆండ్రెజ్ ప్లెంకోవిక్‌తో ప్రధాని మోదీ భేటీ అయ్యారు. టెక్నాలజీ, ఆవిష్కరణలు, నౌకా నిర్మాణం, బ్లూ ఎకానమీ వంటి రంగాల్లో పరస్పర సహకారంపై వారు చర్చించుకున్నారు. లాజిస్టిక్స్, జల రవాణా, డిజిటల్ ట్రాన్స్‌ఫార్మేషన్, రక్షణ వంటి రంగాల్లో సహకారానికి ఎదురు చూస్తున్నామని ప్లెంకోవిక్ వెల్లడించారు. ఎస్తోనియా అధ్యక్షుడు అలార్ కరిస్‌తో ప్రధాని మోదీ భేటీ అయ్యారు. టెక్నాలజీలు, ఇంధన నిర్వహణ, నైపుణ్య రంగాల్లో కలిసి పని చేయాలని నిర్ణయించారు. కజకిస్థాన్‌తో వాణిజ్యం, ఇంధనం, కీలక ఖనిజాలు, రక్షణ రంగాల్లో సహకారానికి మరిన్ని అవకాశాలున్నాయని ప్రధాని మోదీ పేర్కొన్నారు. ఆ దేశ ప్రధాని ఓల్జాస్ బెక్తెనోవ్‌తో ఆయన సమావేశమయ్యారు. పరస్పర విశ్వాసం, గుడ్‌విల్ ఆధారంగా భారత్, భూటాన్ బంధం కొనసాగుతోందని ప్రధాని మోదీ పేర్కొన్నారు. భూటాన్ ప్రధాని షెరింగ్ తాబ్గేతో ఆయన భేటీ అయ్యారు.

గూగుల్ సీఈవో సుందర్ పిచాయ్, సన్ మైక్రో సిస్టమ్స్ సహ వ్యవస్థాపకుడు వినోద్ ఖోస్లాలతోనూ ప్రధాని మోదీ భేటీ అయ్యారు.

### ప్రపంచ నేతలకు స్వాగతం

ఏఐ ఇంపాక్ట్ సమిట్ జరిగే భారత మండపంవద్ద ప్రపంచ దేశాల నేతలకు ప్రధాని మోదీ బుధవారం సాయంత్రం ఘనంగా స్వాగతం పలికారు. ఐక్యరాజ్య సమితి ప్రధాన కార్యదర్శి ఆంటోనియో గుటెరస్, ఐఎంఎఫ్ చీఫ్ క్రిస్టాలినా జార్జీవా, మారిషస్ ప్రధాని నవీన్‌చంద్ర రామ్‌గులాం, క్రోయేషియా ప్రధాని ఆండ్రెజ్ ప్లెంకోవిక్, సెర్బియా అధ్యక్షుడు అలెగ్జాండర్ ఉసిక్, సీషెల్స్ ఉపాధ్యక్షుడు సెబాస్టియన్ పిళ్లై, ఎస్తోనియా అధ్యక్షుడు అలార్ కరిస్, ఫిన్లాండ్ ప్రధాని పెటెరి ఆర్పో, శ్రీలంక అధ్యక్షుడు అనుర కుమార దిసనాయకే, గ్రీస్ ప్రధాని కిరియాంకో మిసోటకిస్, గుయానా ఉపాధ్యక్షుడు భరత్ జగ్దేవ్, భూటాన్ ప్రధాని షెరింగ్ తాబ్గేలను ఆయన స్వాగతించారు. డ్రమ్స్, నాదస్వరం, తంబూరాల వంటి సంప్రదాయ సంగీత ధ్వనుల మధ్య వారికి ఘనంగా స్వాగతం లభించింది. ప్రతి ఒక్కరితో మోదీ కరచాలనం చేశారు.

### నేడు ఏఐ సమిట్‌కు శ్రీకారం

ఏఐ ఇంపాక్ట్ సమిట్‌ను గురువారం ప్రధాని మోదీ ప్రారంభించనున్నారు. భారత్ మండపంలో జరిగే ఈ కార్యక్రమంలో ఆయన ప్రసంగిస్తారు. ఆ తర్వాత సీఈవోలతో చర్చలో భాగస్వాములవుతారు. ప్రారంభ కార్యక్రమంలో మోదీతోపాటు ఐరాస ప్రధాన కార్యదర్శి ఆంటోనియో గుటెరస్, ఫ్రాన్స్ అధ్యక్షుడు ఇమ్మాన్యుయేల్ మెక్రాన్ ప్రసంగిస్తారు.

## లడ్డూ తయారీలో దేవుడి సొమ్ము దోపిడీపై చర్చ జరగాలి

-**మొదటిపేజీ తరువాయి**

ద్వారా రూ.700కి సరఫరా చేస్తూ ఎలా దోచుకు తింటున్నారో తెలియాలి. ఈ అంశంపై మండలిలో చర్చ జరగాలి. జరిగిన మోసమేంటో ప్రజలకు తెలియాలి' అని శాసనమండలి ప్రతిపక్ష నేత బొత్స సత్యనారాయణ వ్యాఖ్యానించారు. బుధవారం ఆయన మీడియా పాయింట్‌లో మాట్లాడారు. 'ఇందాపూర్ డెయిరీతో హెరిటేజ్ సంస్థ చీకటి ఒప్పందం కుదుర్చుకుంది. ఈ రెండు సంస్థలకు ఉన్న అనుబంధంపై ప్రశ్నిస్తే తితిదేతో వివరణ ఇప్పించారు. దానికి బదులు సభలోనే చర్చించొచ్చు కదా? ప్రభుత్వంలో ఉన్నవారు ఇలాంటి తప్పులు చేస్తే.. అధికారంలో కొనసాగే హక్కు ఉందా? కూటమి ప్రభుత్వానికి ఒక్కరోజూ అధికారంలో కొనసాగే హక్కు లేదు' అని బొత్స సత్యనారాయణ ధ్వజమెత్తారు.రెడ్, ఎల్లో కాదు... బ్లూ బుక్: 'మంత్రి లోకేశ్ మీద నాకు ప్రేమ, కోపం లేవు. ఆయన ఇప్పుడిప్పుడే రాజకీయాల్లో ఎదుగుతున్నారు. రాష్ట్రంలో రెడ్‌బుక్, ఎల్లో బుక్ కాకుండా బ్లూ బుక్ రాజ్యాంగం నడిస్తే బాగుంటుంది' అని బొత్స సత్యనారాయణ అన్నారు. కాపులను బీసీల్లో చేర్చాలనే అంశంపై శాసనమండలిలో తొలుత ప్రశ్న వేసిన జనసేన ఎమ్మెల్సీ నాగబాబు.. తర్వాత ఎందుకు ఆ ప్రశ్నను ఉపసంహరించుకున్నారని ప్రశ్నించారు.

### వాళ్లు మా పార్టీలో లేరు

వైకాపా నాయకులకు ఒక స్టాండ్ లేదా? మండలిలో వైకాపా రెండు రకాల తీర్మానాలు ప్రవేశపెట్టిందేమని ఒక విలేకరి అడిగిన ప్రశ్నపై బొత్స స్పందిస్తూ మర్రి రాజశేఖర్, బల్లి కల్యాణ చక్రవర్తి తమ పార్టీలో లేరని, తెదేపాలో చేరారని సెల్‌ఫోన్‌లో ఫొటో చూపించారు. వాళ్ల తీర్మానంతో తమకు సంబంధం లేదని స్పష్టం చేశారు.

'లడ్డూ విషయంలో చంద్రబాబు దేవుడ్ని, ప్రజలను మోసం చేశారు. తప్పులు వాళ్లు చేసి వైకాపాపై బురద జల్లారు. లడ్డూకు వాడే నెయ్యిపై వాయిదా తీర్మానం ఇస్తే చర్చించడానికి ఎందుకు భయపడుతున్నారు?' అని వైకాపా ఎమ్మెల్సీలు వంకా రవీంద్రనాథ్, పర్వతరెడ్డి చంద్రశేఖర్‌రెడ్డి, వరుదు కల్యాణి, కల్పలతారెడ్డి, తోట త్రిమూర్తులు ప్రశ్నించారు.

## మానవ సేవే పరమావధిగా ఇస్కాన్ ప్రయాణం

-**మొదటిపేజీ తరువాయి**

వచ్చానని పేర్కొన్నారు. "దేశంలో పర్యటిస్తున్నప్పుడు ఇస్కాన్ ప్రభావాన్ని గమనించాను. మీరు ప్రచురించిన భగవద్గీత అన్ని వయసుల వారికి, అన్ని వర్గాల వారికీ అక్కరకు వస్తోంది. అయితే భక్తి దగ్గరే ఇస్కాన్ ఆగిపోలేదు. ఎక్కడైనా విపత్తు తలెత్తితే అక్కడకు వెళ్లి చేయందించే మొట్టమొదటి సంస్థగా నిలుస్తోంది. ఆహార పంపిణీ శిబిరాలు ఏర్పాటు, విద్య, వైద్య రంగాలను పేదవారికి చేరువ చేయడానికి అనేక కార్యక్రమాలను చేపడుతోంది' అని అమిత్ షా కొనియాడారు.

## యూట్యూబ్ సేవలకు అంతరాయం..

-**మొదటిపేజీ తరువాయి**

ఫిర్యాదు చేశారు. వీరిలో 74 శాతం మందికి యాప్‌లో సమస్యలు తలెత్తగా, 16 శాతం మందికి వీడియో స్ట్రీమింగ్‌లో ఇబ్బందులు ఎదురైనట్లు తేలింది. ఉదయం 6:30 నుంచి 7:30 గంటల మధ్యలో దాదాపు 20,000 ఫిర్యాదులు నమోదయ్యాయి.

ఈ అంతరాయంపై సోషల్ మీడియా వేదికగా యూజర్లు పెద్ద ఎత్తున స్పందించారు. తమ ఫోన్లలో, టీవీలలో లాగిన్ అవ్వలేకపోతున్నామని, ఖాతాలు మార్చుకోలేకపోతున్నామని కొందరు పేర్కొన్నారు. మరికొందరు తమకు యూట్యూబ్ పేజీ మొత్తం ఖాళీగా కనిపిస్తోందని, కేవలం సైడ్‌బార్ మాత్రమే పనిచేస్తోందని స్క్రీన్‌షాట్లను షేర్ చేశారు.

ప్రపంచవ్యాప్తంగా ఫిర్యాదులు వెల్లువెత్తడంతో యూట్యూబ్ స్పందించింది. "ఈ సమస్య మా దృష్టికి వచ్చింది. దీనిని పరిశీలిస్తున్నాము. పరిష్కారం ఇంకా లభించనప్పటికీ, పరిస్థితిని నిశితంగా గమనిస్తున్నాము. తదుపరి అప్‌డేట్‌లను తెలియజేస్తాం" అని ఒక ప్రకటనలో పేర్కొంది. అయితే, ఈ సాంకేతిక లోపానికి గల కారణాలను గానీ, సేవలు ఎప్పుడు పూర్తిగా పునరుద్ధరించబడతాయన్నది గానీ యూట్యూబ్ ఇంకా వెల్లడించలేదు.

## క్రైస్తవ సోదరులకు శుభాకాంక్షలు తెలిపిన నారా లోకేశ్

-**మొదటిపేజీ తరువాయి**

శుభాకాంక్షలు. యేసు క్రీస్తు జీవితం, త్యాగాలను స్మరించుకుంటూ 40 రోజుల పాటు ఉపవాసం, ప్రార్థన, ధ్యానంతో గడిపే ఈ పవిత్రమైన సమయం ప్రతి ఒక్కరిలో విశ్వాసాన్ని, కరుణను, ఆశను పునరుద్ధరించాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నాను" అని పేర్కొన్నారు. మంత్రి నారా లోకేశ్ తన సందేశాన్ని ఫేస్‌బుక్, ఎక్స్ వంటి సామాజిక మాధ్యమాల ద్వారా పంచుకున్నారు. ఆయన పోస్ట్‌పై క్రైస్తవ సంఘాల నుంచి సానుకూల స్పందన వ్యక్తమవుతోంది. పలువురు నెటిజన్లు ఆయనకు ధన్యవాదాలు తెలుపుతున్నారు.

## ఏఐ ఎక్స్‌పోలో చైనా రోబో వివాదం

-**మొదటిపేజీ తరువాయి**

డాగ్‌ను ప్రదర్శించింది. దీనిపై ఆ వర్సిటీ కమ్యూనికేషన్స్ ప్రొఫెసర్ నేహా సింగ్ డీడీ న్యూస్‌తో మంగళవారం మాట్లాడారు. ఆ రోబోను తమ వర్సిటీకి చెందిన సెంటర్ ఆఫ్ ఎక్స్‌లెన్స్ తయారు చేసిందని వివరించారు. ఈ వీడియో వైరల్ కావడంతో సోషల్ మీడియాలో ఆ రోబో అసలు విషయాన్ని బయటపెట్టారు. అది యూనిట్రీ గో–2 రోబో అని, చైనాలోని యూనిట్రీ తయారు చేసిందని వెల్లడించారు. దీంతో వెంటనే ప్రభుత్వం జోక్యం చేసుకుని ఆ వర్సిటీ స్టాల్‌ను ఖాళీ చేయించింది. మరోవైపు వర్సిటీ యాజమాన్యం క్షమాపణలు చెప్పింది. ఆ రోబో డాగ్ సాంకేతిక మూలాల గురించి తమ ప్రతినిధికి తెలియదని, కెమెరా ముందు అత్యుత్సాహంతో తప్పుడు సమాచారాన్ని అందించారని ఓ ప్రకటనలో తెలిపింది. ఏఐ సమిట్‌లో చైనా వస్తువులను ప్రదర్శించి దేశ ప్రతిష్ఠను దెబ్బతీశారని కాంగ్రెస్ అగ్ర నేత రాహుల్ గాంధీ విమర్శించారు. అస్తవ్యస్తంగా ఏర్పాటు చేసిన ఒక ప్రచార ఆర్భాటంగా ఏఐ సదస్సును ఆయన అభివర్ణించారు.

## రాజ్యసభ ఎన్నికల షెడ్యూల్ విడుదల..

-**మొదటిపేజీ తరువాయి**

అదే రోజు ఓట్ల లెక్కింపు చేపడతామని తెలిపింది.

10 రాష్ట్రాలకు చెందిన ఈ 37 రాజ్యసభ స్థానాలు ఏప్రిల్ 2, 9 తేదీలతో ఖాళీ కానున్న సంగతి గమనార్హం. వీటిలో అత్యధికంగా మహారాష్ట్ర నుంచి ఏడు సీట్లు ఉన్నాయి. తర్వాతి స్థానాల్లో తమిళనాడు (6), పశ్చిమ బెంగాల్ (5), బిహార్ (5), ఒడిశా (4), అస్సాం (3), తెలంగాణ (2), ఛత్తీస్‌గఢ్ (2), హరియాణా (2), హిమాచల్ ప్రదేశ్ (1) ఉన్నాయి. ఏప్రిల్‌లో పదవీకాలం ముగియనున్న ప్రముఖ నేతల్లో రాజ్యసభ డిప్యూటీ ఛైర్మన్ హరివంశ్ (జేడీయూ), శరద్ పవార్ (ఎన్సీపీ–ఎస్పీ), రాందాస్ అఠవాలే (ఆర్పీఐ–ఏ), తిరుచ్చి శివ (డీఎంకే) తదితరులు ఉన్నారు. తెలంగాణ నుంచి ఎగువ సభకు ఎన్నికైన అభిషేక్ సింఘ్వీ (కాంగ్రెస్), కె.ఆర్.సురేశ్ రెడ్డి (భారాస) పదవీకాలం ఏప్రిల్ 9తో పూర్తికానుంది. ప్రస్తుతం మహారాష్ట్ర, ఒడిశా, బిహార్, ఛత్తీస్‌గఢ్, హరియాణా, అస్సాంలలో భాజపా సొంతంగానో, పాలక సంకీర్ణంలో మిత్రపక్షంగానో అధికారంలో ఉంది. ఎగువ సభలో పార్టీ బలం పెరిగేందుకు ఇది దోహదపడనుంది. ఏప్రిల్‌లో 9 మంది భాజపా ఎంపీలు పదవీ విరమణ చేయనున్నారు. రాబోయే ఎన్నికల్లో ఆ పార్టీ 15–18 స్థానాలు గెల్చుకునే అవకాశాలు ఉన్నాయి. హిమాచల్, తమిళనాడు, తెలంగాణ, బెంగాల్‌లలో విపక్ష పార్టీల ప్రభుత్వాలు ఉన్నాయి.

### బెంగాల్ నుంచి ప్రాతినిధ్యం కోల్పోనున్న వామపక్షాలు

బెంగాల్‌లో ఎన్నికలు జరగనున్న ఐదు రాజ్యసభ స్థానాల్లో నాలుగింటిని దక్కించుకునే బలం తృణమూల్ కాంగ్రెస్‌కు ఉంది. మిగిలిన ఒక్క స్థానం భాజపా ఖాతాలో పడొచ్చు. బెంగాల్‌ను 2011 వరకు వరుసగా మూడు దశాబ్దాలు పాలించిన వామపక్షాలు.. రాష్ట్రం నుంచి రాజ్యసభకు ప్రాతినిధ్యాన్ని తొలిసారిగా ఈ ఎన్నికలతో పూర్తిగా కోల్పోనున్నాయి. సీపీఎం నేతృత్వంలోని వామపక్ష కూటమికి బెంగాల్‌లో ప్రస్తుతం లోక్‌సభ సభ్యులు కూడా లేరు. అసెంబ్లీలోనూ కూటమికి ప్రాతినిధ్యం లేకపోవడం గమనార్హం.

## ప్రభుత్వ పాఠశాలలోనే నాణ్యమైన విద్య మాజీ మంత్రి గుండె విజయరామారావు



**సీకే న్యూస్ బుధవారం 18 హనుమకొండ జిల్లా ధర్మసాగర్ మండలం ప్రతినిధి కమలాకర్:**ధర్మసాగర్ ప్రభుత్వ పాఠశాలలోనే నాణ్యమైన విద్య లభిస్తుందని మాజీ మంత్రి గుండె విజయరామరావు అన్నారు.ధర్మసాగర్ మండలంలో కేంద్ర ప్రభుత్వ పాఠశాలలో చదువుకునే విద్యార్థులకు ఉచితంగా 300 సైకిళ్లను,, ఎలిమెంట్లను పంపించేశారు . ఈ సందర్భంగా గుండె విజయరామారావు మాట్లాడుతూ విద్యార్థులు క్రమశిక్షణతో ఉంటూ అనుభవిజ్ఞులైన ఉపాధ్యాయులు బోధించే విద్యా బోధన లక్ష్యాలను అర్థం చేసుకుంటూ జ్ఞానాన్ని పెంచుకోవాలని అన్నారు విద్యార్థులు పాఠశాలకు ప్రతిరోజు సైకిల్ పై వెళ్లడం ద్వారా వారికి వ్యాయోమం చేసినట్లు కూడా ఉంటుందని అది వారి మేధో సంపత్తికి కూడా దోహదం పడుతుందని విద్యార్థులు గొప్ప స్థాయికి చేరుకోవాలని సూచించారు ఈ కార్యక్రమంలో తంకశాల అశోక్ రిటైర్డ్ కేయూ ప్రొఫెసర్ వెంకటనారాయణ డాక్టర్ శ్వేత డాక్టర్ రాహుల్ డాక్టర్ మురళీకృష్ణ డాక్టర్ కిరణ్ రెడ్డి ధర్మసాగర్ మండలంలోని వివిధ గ్రామ తల్లిదండ్రులు విద్యార్థులు పాల్గొన్నారు.ద

## గ్రూప్ 1 శిక్షణ అధికారులు, రుక్మాపూర్ గ్రామాన్ని సందర్శించారు



**ఫిబ్రవరి 18 సీ కే న్యూస్ చేగుంట** : చేగుంట మండలం రుక్మాపూర్ గ్రామ పంచాయతీని బుధవారం గ్రూప్-1 శిక్షణ అధికారులు సందర్శించారు. గ్రామ సందర్శన కార్యక్రమంలో భాగంగా గ్రామానికి విచ్చేసిన అధికారుల బృందం, పంచాయతీ పాలన మరియు ప్రభుత్వం అమలు చేస్తున్న వివిధ పథకాల తీరుతెన్నులను క్షుణ్ణంగా పరిశీలించారు.

?ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ కంచనపల్లి నవీన్, ఉప సర్పంచ్ కొలుపుల రామస్వామి మరియు వార్డు సభ్యులు అధికారులకు ఘనస్వాగతం పలికారు. అనంతరం గ్రామ సచివాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో పంచాయతీ కార్యదర్శి అధికారులకు రికార్డులను చూపిస్తూ, గ్రామ అభివృద్ధి పనులను వివరించారు.

?పర్యటనలో ముఖ్యాంశాలు:

?పాలన పరిశీలన: గ్రామ పంచాయతీ నిర్వహిస్తున్న రిజిస్టర్లు, నిధుల వినియోగం మరియు పారదర్శక పాలనపై అధికారులు సంతృప్తి వ్యక్తం చేశారు.

?ప్రభుత్వ పథకాలు: ఉపాధి హామీ పనులు, మిషన్ భగీరథ నీటి సరఫరా, పారిశుద్ధ్య నిర్వహణ మరియు హరితహారం వంటి పథకాలు క్షేత్రస్థాయిలో ఎలా అమలు అవుతున్నాయో అధికారులు స్వయంగా తెలుసుకున్నారు.

?ప్రజా ప్రతినిధుల భాగస్వామ్యం: గ్రామాన్ని ఆదర్శంగా తీర్చిదిద్దడంలో సర్పంచ్ మరియు వార్డు సభ్యులు చూపిస్తున్న చొరవను అధికారులు అభినందించారు.

?ఈ పర్యటనలో శిక్షణ అధికారులు పాడి జీవన్ రెడ్డి (ఇఖ్రా), అనుషా కలం (గ్రాణజ), జక్కుల అరుణ్ కుమార్ (రూజూ), ఎం. అరుణ కుమారి (ఖూ), కరాండే మహేందర్ (ఇఖ్రా), మరియు మహమ్మద్ ముస్తఫా సిద్ధిఖీ (రూజూ) తదితరులు పాల్గొన్నారు. గ్రామ అభివృద్ధిలో పంచాయతీ కార్యదర్శి మరియు స్థానిక ప్రజా ప్రతినిధుల సమన్వయం బాగుందని అధికారులు కొనియాడారు.

?ఈ కార్యక్రమంలో ఎంపీడీవో, ఎంపిఓ, ఏపీవో, ఏపిఎం, ఏ ఈ ఓ ఎస్, గ్రామ పంచాయతీకార్యదర్శులు, వార్డు సభ్యులు, సచివాలయ సిబ్బంది మరియు గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

## బీజేపీలోకి యువ నాయకుడు లింగయ్య



**సి కె న్యూస్ ఆత్మకూరు యం రిపోర్టర్ షైక్ అజీజ్**:యాదాద్రి భువనగిరి జిల్లా:
బీఆర్ఎస్ పార్టీలో ఆలేరు నియోజకవర్గ యువజన విభాగంలో ఉపాధ్యక్షులుగా కీలక పాత్ర పోషించిన యువ నాయకుడు భాషబోయిన లింగయ్య ఈరోజు భారతీయ జనతా పార్టీలో చేరారు.

యాదాద్రి భువనగిరి బీజేపీ జిల్లా కార్యదర్శి తడిసిన మల్లారెడ్డి సమక్షంలో, వారి నివాసంలో లింగయ్య పార్టీ కండువా కప్పి సాదరంగా పార్టీలోకి ఆహ్వానించారు,వారితో పాటు గ్రామ సర్పంచ్ నర్రాముల రామలింగయ్య , బీజేపీ మండల నాయకులు బండి ఉప్పలయ్య ఉన్నారు, పార్టీ నియమ నిబంధన ప్రకారం నడుచుకొని పార్టీ అభివృద్ధి కోసం పాటుపడాలి అని మల్లారెడ్డి అన్నారు

# ప్రతి పదో తరగతి విద్యార్థి ఉత్తీర్ణత సాధించేలా కట్టుదిట్టమైన ప్రణాళిక అమలు చేయాలి.



- **పదో తరగతి విద్యార్థులందరిని సమీప ప్రభుత్వ జూనియర్ కళాశాలతో అనుసంధానం చేయాలి.**
- **జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్..**

**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),ఫిబ్రవరి 18,**జిల్లా వ్యాప్తంగా ఉన్న ప్రతి పదో తరగతి విద్యార్థి ఉత్తీర్ణత సాధించేలా కట్టుదిట్టమైన కార్యాచరణ ప్రణాళికను అమలు చేయాలని జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ అధికారులను ఆదేశించారు. పదో తరగతి ఉత్తీర్ణత శాతం పెంపు, ప్రభుత్వ జూనియర్ కళాశాలల్లో ప్రవేశాల పెంపు, పాఠశాలల్లో త్రాగునీటి, మరుగుదొడ్ల సౌకర్యాల మెరుగుదల తదితర అంశాలపై బుధవారం ఐడీఓసీ కార్యాలయంలోని కలెక్టర్ క్యాంపు కార్యాలయం నుండి అదనపు కలెక్టరు డి వేణుగోపాల్, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విద్యా చందన, జడ్పీ సీఈవో నాగలక్ష్మితో కలిసి ఎంఈఓలు, ఏపీఎంలు, సంబంధిత శాఖల అధికారులతో జూమ్ ద్వారా సమీక్ష సమావేశం నిర్వహించారు.

ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ గత విద్యా సంవత్సరపు ఫలితాల విశ్లేషణలో గణితం, సైన్స్, తెలుగు విషయాలలో విద్యార్థులు వెనుకబడినట్టు గమనించామని తెలిపారు. ప్రతి విద్యార్థి ఉత్తీర్ణత సాధించేలా సమగ్ర కార్యాచరణ ప్రణాళిక రూపొందించాలని సూచించారు. ప్రీ-ఫైనల్ పరీక్షల ఫలితాల ఆధారంగా చదువులో వెనుకబడిన విద్యార్థులను ప్రధానోపాధ్యాయులు రెండు రోజుల్లో గుర్తించి వివరాలు సమర్పించాలని ఆదేశించారు. గ్రామ స్థాయిలో మహిళా సమాఖ్య సభ్యులు కూడా విద్యార్థుల విజయంలో భాగస్వాములు కావాలని, అవసరమైతే వారి తల్లిదండ్రులకు కౌన్సిలింగ్ నిర్వహించాలని తెలిపారు . సాయంత్రం నిర్వహించే స్టడీ అవర్స్‌ను విఓఏ లు పర్యవేక్షించాలని సూచించారు. ఆకాంక్షిత విద్యార్థుల కోసం ప్రత్యేక ప్రశ్నాపత్రాలు, పాఠ్యసామగ్రిని ఆధునిక సాంకేతిక పరిజ్ఞానంతో సిద్ధం చేసి అందించాలని తెలిపారు. బాలికలతో పోలిస్తే బాలుర ఉత్తీర్ణత శాతం తక్కువగా ఉన్న నేపథ్యంలో వారి హాజరు శాతం పెంపునకు ప్రత్యేక చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.

జిల్లాలోని ప్రతి పదో తరగతి విద్యార్థిని సమీప ప్రభుత్వ జూనియర్ కళాశాలతో అనుసంధానం చేయాలని, అందుబాటులో ఉన్న కోర్సులు, సౌకర్యాల వివరాలతో కరపత్రాలు పంపిణీ చేయాలని సూచించారు. పేద కుటుంబాల విద్యార్థులు ప్రైవేట్ కళాశాలల్లో చేరి ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొనకుండా ప్రభుత్వ జూనియర్ కళాశాలల్లోనే ప్రవేశాలు పొందేలా ప్రత్యేక చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు.

అలాగే జిల్లాలోని అన్ని ప్రభుత్వ పాఠశాలల్లో త్రాగునీటి సౌకర్యాలు సమృద్ధిగా ఉండేలా చూడాలని, మిషన్ భగీరథ అధికారులతో సమన్వయం చేసుకొని అవసరమైన మరమ్మత్తులు తక్షణమే పూర్తి చేయాలని అన్నారు . పదో తరగతి పరీక్షల ప్రారంభానికి ముందే అన్ని ఉన్నత పాఠశాలల్లో త్రాగునీటి సదుపాయం ఉండేలా చర్యలు తీసుకోవాలని, అవసరమైన వివరాలను నివేదికల రూపంలో సమర్పించాలని ఆదేశించారు. బాలికల మరుగుదొడ్లు లేని పాఠశాలలు ఏవీ ఉండకూడదని స్పష్టం చేస్తూ త్రాగునీటి, మరుగుదొడ్ల మరమ్మత్తులను వెంటనే పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు.

జిల్లా వ్యాప్తంగా 30 సంవత్సరాల లోపు పదో తరగతి, ఇంటర్, ఐటీఐ ఉత్తీర్ణుల వివరాలు, వారు ప్రస్తుతం నిర్వహిస్తున్న ఉపాధి/వృత్తి సమాచారంతో వీఓఏ లు సమగ్ర నివేదిక రూపొందించి సమర్పించాలని సూచించారు. నిరుద్యోగ యువతను గుర్తించి వారికి నైపుణ్య శిక్షణ కల్పించి ఉపాధి అవకాశాలు కల్పించే దిశగా చర్యలు చేపడతామని కలెక్టర్ తెలిపారు.

ఈ సమావేశంలో మిషన్ భగీరథ ఈఈ తిరుమలేష్, విద్యాశాఖ కోఆర్డినేటర్ సతీష్ సంబంధిత శాఖ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## నిరంతర సాధన తోనే ఉత్తమ ఫలితాలు సాధ్యం......



- **లిటిల్ ఫ్లవర్స్ విద్యా సంస్థల డైరెక్టర్ మాగంటి ప్రసాద్ బాబు మాగంటి రమేష్ బాబు**
- **జేఈఈ మెయిన్స్ విజేతలకు ఘన సత్కారం**

**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా/ భద్రాచలం ప్రతినిధి, ( సాయి కౌశిక్),ఫిబ్రవరి 18,**ప్రతి విద్యార్థి పై వ్యక్తిగత శ్రద్ధతో నిరంతర పర్యవేక్షణతో పాటు విద్యార్థులతో నిరంతర సాధన చేపించడంతోనే ఉత్తమ ఫలితాలు సాధించగలమని విద్యా సంస్థల డైరెక్టర్లు మాగంటి ప్రసాద్ బాబు మాగంటి రమేష్ బాబు లు అన్నారు. ఇటీవల విడుదలైన జేఈ మెయిన్స్ మొదటి విడత ఫలితాలలో అత్యుత్తమ ర్యాంకులు సాధించి ఉమ్మడి ఖమ్మం జిల్లాలోని అగ్రస్థానంలో నిలిచిన లిటిల్ ఫ్లవర్స్ విద్యార్థిని విద్యార్థులను బుధవారం ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా మాగంటి ప్రసాద్ బాబు మాగంటి రమేష్ బాబు లు మాట్లాడుతూ ఇంటర్ ఫలితాలతో పాటు మెయిన్స్ అడ్వాన్స్ నీట్ ఎంసెట్ తదితర పోటీ పరీక్షలలో సైతం విద్యాసంస్థల విజేతలుగా నిలుస్తున్నాయని అన్నారు. విద్యార్థులలో కలిగే పరీక్ష భయం పోగొట్టేందుకు మంత్లీ టెస్టులతో పాటు వీక్లీ టెస్టులు నిర్వహిస్తూ విద్యార్థులకు పరీక్షా భయం పోగొట్టేందుకు నిరంతర సాధనను అందిస్తున్నామని తెలిపారు. లిటిల్ ఫ్లవర్స్ విద్యా సంస్థలలో విద్యను అభ్యసించిన ఎంతోమంది విద్యార్థిని విద్యార్థులు దేశ విదేశాలలో ఉన్నత స్థాయిలో నిలిచి భద్రాచలం ఏజెన్సీకి కీర్తి ప్రతిష్టలు తీసుకొస్తున్నారని అన్నారు . లిటిల్ ఫ్లవర్స్ లో విద్యను అభ్యసించి ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థిని విద్యార్థులతో పాటు వారి తల్లితండ్రులను కూడా సత్కరించడం ఆనవాయితీగా వస్తుందని ఈ విజయాలకి మూల కారణమైన తల్లితండ్రులను కూడా గౌరవించుకోవడం బాధ్యతగా గుర్తిస్తామని ఆయన అన్నారు. ఈ ఫలితాలతో మరెన్నో విజయాలు సాధించేందుకు ప్రణాళికబద్ధంగా ముందుకు వెళ్తామని తెలిపారు. అనుభవం అంకిత బావ తో విధులు నిర్వహించే ఉపాధ్యాయుని ఉపాధ్యాయుల సహకారంతోనే లిటిల్ ఫ్లవర్స్ విద్యా సంస్థలు గత 15లుగా తిరుగులేని విజయాలు సాధిస్తున్నాయని మాగంటి రమేష్ బాబు స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో విద్యార్థిని విద్య తల్లిదండ్రులతో పాటు గణిత అధ్యాపకులు ఎండి బషీర్ పాల్గొన్నారు

## మేయర్ మూడ్ గణేష్'కు ఘన సన్మానం...

- **కొత్తగూడెం కార్పొరేషన్ విజయంతో సిపిఐ చారిత్రాత్మక ఘనత..**
- **జిల్లా కార్యదర్శి సాబీర్ పాషా,**
- **శేషగిరి భవన్‌లో శాలువాలు, పూలమాలతో సత్కారం...**
- **ప్రజా ఆశయాల విజయమే ఈ ఫలితం --- కోరిమి రాజ్ కుమార్..**




**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),ఫిబ్రవరి 18,**
కొత్తగూడెం కార్పొరేషన్‌కు తొలిసారిగా జరిగిన ఎన్నికల్లో సిపిఐ 23 దివిజన్లతో పాటు మేయర్ స్థానాన్ని కైవసం చేసుకోవడం పట్ల ఏఐటీయూసీ అనుబంధ సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ ఆనందం వ్యక్తం చేసింది. ఈ సందర్భంగా మేయర్‌గా ఎన్నికైన మూడ్ గణేష్‌ను, కొత్తగూడెం ఎమ్మెల్యే, సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావు పర్యవేక్షణ, సూచనలతో పార్టీ అభ్యర్థుల గెలుపుకు నిరంతర కృషి చేసిన సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్.కె. సాబీర్ పాషాను ఘనంగా సన్మానించారు. సిపిఐ, ఏఐటీయూసీ జిల్లా కార్యాలయం శేషగిరి భవన్‌లో బుధవారం జరిగిన కార్యక్రమంలో ఇద్దరికి శాలువాలు కప్పి, పూలమాలలు వేసి అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా యూనియన్ కేంద్ర కమిటీ ప్రధాన కార్యదర్శి కోరిమి రాజ్ కుమార్ మాట్లాడుతూ కార్మిక, ప్రజా వర్గాల విశ్వాసానికి ఇది నిదర్శనమని అన్నారు. ప్రజా సమస్యల పరిష్కారానికి సిపిఐ ఎల్లప్పుడూ కట్టుబడి ఉంటుందని తెలిపారు. కొత్తగూడెం అభివృద్ధికి మేయర్, ప్రజాప్రతినిధులు కృషి చేయాలని ఆకాంక్షించారు. ఈ విజయం ప్రజా పోరాటాలకు లభించిన గౌరవమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు ఎస్ వి రమణ మూర్తి, బాజీ సైదా తదితరులు పాల్గొన్నారు.

## మానవత్వాన్ని చాటుకున్న కొత్వాల దంపతులు

- **1 లక్షా 53 వేల రూపాయల ఆర్థిక సాయం అందజేసిన కొత్వాల దంపతులు**
- **అనారోగ్యంతో చికిత్స పొందుతున్న బాలుడిని మానవత్వంతో ఆదుకోవాలి**
- **రాష్ట్ర మార్కెఫెడ్ మాజీ డైరెక్టర్, డీసీఎంఎస్ మాజీ చైర్మన్ కొత్వాల**



**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా / పాల్వంచ ప్రతినిధి, ( సాయి కౌశిక్),ఫిబ్రవరి 18,**పాత పాల్వంచ గ్రామస్థుల ద్వారా బాలుడి కుటుంబానికి 1 లక్షా 53 వేల రూపాయల ఆర్థిక సాయం అందజేసిన కొత్వాల దంపతులు. అనారోగ్యంతో చికిత్స పొందుతున్న పాత పాల్వంచకు చెందిన బాలుడు బద్రిని మానవత్వంతో ఆదుకోవాలని రాష్ట్ర మార్కెఫెడ్ మాజీ డైరెక్టర్, డీసీఎంఎస్ మాజీ చైర్మన్ కొత్వాల శ్రీనివాసరావు అన్నారు. 46వ డివిజన్ పాత పాల్వంచకు చెందిన సీతారామరాజు, ప్రమీల దంపతుల కుమారుడు బద్రి ఇటీవల అనారోగ్యంతో పాల్వంచ ప్రభుత్వ ఆస్పత్రికి వైద్య చికిత్స నిమిత్తం వెళ్ళగా ఇంజక్షన్ వికటించి తీవ్ర అనారోగ్యం పాలవగా, విజయవాడలోని ప్రైవేట్ ఆస్పత్రిలో చేర్పించారు. వైద్యానికి లక్షలాది రూపాయలు అవసరమవుతుండగా పాత పాల్వంచలోని కొంత మంది దాతలు మానవత్వంతో 1 లక్షా 53 వేల రూపాయలు సేకరించారు. పాత పాల్వంచలోని కొత్వాల స్వగృహంలో బుధవారం ఈ పైకాన్ని కొత్వాలతోపాటు 46వ డివిజన్ కార్పొరేటర్ కొత్వాల విమలాదేవిలు బాలుడి తండ్రి సీతారామరాజుకు అందజేశారు.ఈ సందర్భంగా కొత్వాల మాట్లాడుతూ బాలుడి చికిత్సకు లక్షల రూపాయలు అవసరం వుందని, దాతలు విరాళాలు ఇచ్చి ఆదుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామస్థులు శిరీష, గౌరీ, నాగమణి, ఆదిలక్ష్మి, వినయ్, వసుమల్ల సుందరరావు తదితరులు పాల్గొన్నారు.

## శ్రీమతి కేశవ దాసు శోభారాణి పదవి విరమణ.

**సి కె న్యూస్ వలిగొండ మండలం ప్రతినిధి బాలరాజు ఫిబ్రవరి 18.**
యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల పరిధిలో ఉన్న ఆరూరు గ్రామంలో ప్రభుత్వ హెల్త్ సెంటర్లో దాదాపు చాలా సంవత్సరాల నుండి ప్రజలకు అందుబాటులో ఉంటూ ఇదే సెంటర్లో సేవ చేస్తూ ఉత్తమ సేవ అవార్డు గ్రహీత గా ఎన్నికయి జిల్లా కలెక్టర్ ద్వారా అవార్డు అందుకున్నారు ఈమె సేవలను మరవరానివి చుట్టుపక్కల మహిళలు ఈమె పేరు తెలియని వారు ఉండరు. ప్రభుత్వ హెల్త్ సెంటర్లో సేవా కార్యక్రమాలు కు పెట్టినదిగా పేరు శ్రీమతి కేశవాదాసు శోభారాణి పదవి విరమణ ఫిబ్రవరి 28న ఆరూరు లక్ష్మీనరసింహస్వామి ఫంక్షన్ హాలులో 10:30 కు ఉంటుందని ఆమె మీడియా ద్వారా తెలియజేసినారు.

ఈ కార్యక్రమానికి అభిమానులు హెల్త్ డిపార్ట్మెంట్ సిబ్బంది ఏఎన్ఎంలు నర్సులు డాక్టర్లు అరూరు గ్రామ ప్రజలు రావలసిందిగా కోరినారు.



# విద్యార్థుల ఫీజు బకాయిలు వెంటనే విడుదల చేయాలి.

- రానున్న బడ్జెట్లో విద్యారంగానికి 50వేల కోట్ల నిధులు కేటాయించాలి.
- కమిషన్లు రావానే విద్యార్థుల స్కాలర్షిప్లు ఇవ్వట్లేదు ప్రభుత్వంలి
- అధిక ఫీజులు వసూలు చేస్తున్న స్కూల్ లపై కఠిన చర్యలు తీసుకోవాలి.



**సి కె న్యూస్ వలిగొండ మండలం ప్రతినిధి బాలరాజు ఫిబ్రవరి 18.** ఈనెల 20న కృష్ణన్న ఆధ్వర్యంలో చేపట్టే ధర్నాను విజయవంతం చేయాలి

పల్లగొర్ల మోదీరాందేవ్

నార్కెట్పల్లి : విద్యార్థులకు రావాల్సిన ఫీజు బకాయిలు విడుదల చేయాలని నార్కట్పల్లిలో విద్యార్థులతో సమావేశం ఏర్పాటు చేశారు ఈ సమావేశాన్ని ఉద్దేశించి బీసీ విద్యార్థి సంఘం రాష్ట్ర కన్వీనర్ పల్లగొర్ల మోదీరాందేవ్ మాట్లాడుతూ రాజ్యసభ వీూ ఆర్ కృష్ణన్న, బీసీ సంఘం జాతీయ వర్కింగ్ ప్రెసిడెంట్ ర్యాగ అరుణ్ కుమార్ ఆధ్వర్యంలో ఈనెల 20వ తేదీన జరిగే ధర్నాను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు

రాష్ట్రవ్యాప్తంగా విద్యార్థులకు పెండింగ్ లో ఉన్న 8500 కోట్ల స్కాలర్షిప్ ఫీజు రియంబర్స్మెంట్ బకాయిలను విడుదల చేయాలని పూర్తి ఫీజులను ప్రభుత్వమే భరించాలని రానున్న 2026-27 బడ్జెట్లో విద్యారంగానికి 50వేల కోట్ల నిధులు కేటాయించాలి సంక్షేమ హాస్టల్లు గురుకులాలలో మెరుగైన వసతులు కల్పించాలి, ఫీజుల పేరుతో విద్యార్థులు రక్తం తాగుతున్న స్కూల్లో గుర్తింపు రద్దు చేయాలి యజమాన్యం పై కఠిన చర్యలు తీసుకోవాలి, రాష్ట్రంలో ఖాళీగా ఉన్న 2,50, లక్షల ఉద్యోగాలు భర్తీ చేయాలన్నారు స్కాలర్షిప్ ఫీజు బకాయిలు ఇవ్వకుండా పేద విద్యార్థులను విద్యకు దూరం చేస్తుంది ఈ ప్రభుత్వం, విద్యార్థులకు రావలసిన ఫీజు బకాయిలు వెంటనే విడుదల చేయాలి ఇంజనీరింగ్ ఎంబీఏ ఎంసీఏ చదువుకునే ప్రతి విద్యార్థికి పూర్తి ఫీజు ప్రభుత్వమే భరించాలి సంక్షేమ హాస్టల్సకు సొంతభవనాలు నిర్మించాలి అప్లై చేసుకున్న ప్రతి ఒక్కరికి ఓవర్సీస్ స్కాలర్షిప్ ఇవ్వాలి మెస్ చార్జీలు పెంచాలి విద్యార్థులకు ఇస్తా అన్న ఐదు లక్షల భరోసా కార్డు ఇవ్వాలి విద్యార్థులకు ఇవ్వడానికి డబ్బులు లేవు గాని ఫోర్త్ సిటీకి మూసి ప్రాజెక్టులకు లక్షల కోట్లు ఎక్కడివి ప్రభుత్వం దగ్గర మెస్సి ఫుట్బాల్ మిస్ వరల్డ్ కు కోట్ల రూపాయలు ఉంటాయి గాని విద్యార్థులకు ఇస్తానికి ప్రభుత్వం దగ్గర డబ్బులు లేవా , 100రోజుల్లోనే విద్యార్థుల సమస్యలన్నీ పరిష్కరిస్తామని చెప్పి అధికారంలోకి వచ్చాక విద్యార్థుల చావులపై పేలాలు ఏరుకుంటుంది ప్రభుత్వం 100 రోజుల్లో రాజీవ్ గాంధీ ఇంద్రగాంధీ విగ్రహాలు తప్ప రాష్ట్ర ప్రజల బ్రతుకులు ఏమి మారలేదు రాష్ట్రంలో ఖాళీగా ఉన్న 2.50 లక్షల ఉద్యోగాలను భర్తీ చేయాలి ఈ ప్రభుత్వాన్ని నిరుద్యోగులు జబ్బకు సంచేసుకొని ఊరూరు తిరిగి అధికారంలో తీసుకొస్తే ఈ ప్రభుత్వం నిరుద్యోగులను నిలువున ముంచుతుంది యానుండి ౧+కి పేర్లు మార్పుకు2700 కోట్లు ఖర్చుపెట్టిన ఈ గొప్ప ప్రభుత్వానికి స్కైవర్లకు ఫ్లైఓవర్లకు మిషన్ భగీరథ మిషన్ కాకతీయలకు లక్షల కోట్లు ఉంటాయి కానీ విద్యార్థులకు ఇస్తానందుకు డబ్బులు లేవని చేతులు దులుపుకుంటుంది ప్రభుత్వం సంక్షేమ హాస్టలకు సొంత భవనాలులేవు ఉన్న అద్దె కొంపలకు బెచ్చులూడి విద్యార్థులు చనిపోయే ప్రమాదం ఉన్న ఈ ప్రభుత్వం నిమ్మకు నీరు ఎత్తినట్లుగా వ్యవహరిస్తుంది ఆర్ కృష్ణన్న కొట్లాడి విద్యార్థుల కోసం పూర్తి ఫీజులను ప్రభుత్వమే భరించే విధంగా పెట్టిస్తే ఆ జీవోను ఈ ప్రభుత్వం తుంగలోకి దొరుకుతుంది రాజకీయంగా ఆర్థికంగా విద్యా పరంగా ఎస్సీ ఎస్టీ బీసీలు ఎదవకుండా కుట్ర చేస్తున్నారు ప్రభుత్వం నాయకులు ఇక ఊరుకునే ప్రసక్తే లేదు ఈ ప్రభుత్వం వెంటనే విద్యార్థుల ఫీజు బకాయిలను విడుదల చేయాలి పెంచిన ఫీజులన్నీ ప్రభుత్వమే భరించాలి ఖాళీగా ఉన్న ఉద్యోగాలు భర్తీ చేయాలి జనాభా తమాషా ప్రకారం గా ఎస్సీ ఎస్టీ బీసీలకు రాజకీయ అవకాశాలు కల్పించాలి లేనియెడల పెద్ద ఎత్తున వీూ ఆర్ కృష్ణన్న ఆధ్వర్యంలో ధర్నాలు రాస్తారోకోలు బస్సులు దానాలు చేసి ప్రభుత్వని అట్టుడికిస్తామని హెచ్చరిస్తున్నాం ఈ సమావేశంలో బీసీ యువజన సంఘం ఉమ్మడి జిల్లా కన్వీనర్ ఎడ్ల మహాలింగం, బిజెపి నాయకులు కాబట్టి సత్తన్న, అయితే గోని మహేష్, గిరీష్ రెడ్డి, సురేందర్, యశ్వంత్, ఉపేందర్ రెడ్డి, సుహాస్ గౌడ్, మనీ భాస్కర్ తదితరులు పాల్గొన్నారు

# కొత్వాల దంపతులను ఘనంగా సన్మానించిన మైనార్టీ నాయకులు

- ముస్లిం మైనార్టీల సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వం ధ్యేయం
- రాష్ట్ర మార్కెఫెడ్ మాజీ డైరెక్టర్, డీసీఎంఎస్ మాజీ చైర్మన్ కొత్వాల



**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా / పాల్వంచ ప్రతినిధి, ( సాయి కౌశిక్),ఫిబ్రవరి 18,** తెలంగాణా రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వం ముస్లిం మైనార్టీల సంక్షేమానికే కట్టుబడి వున్నదని రాష్ట్ర మార్కెఫెడ్ మాజీ డైరెక్టర్, డీసీఎంఎస్ మాజీ చైర్మన్ కొత్వాల శ్రీనివాసరావు అన్నారు. ఇటీవల కొత్తగూడెం మున్సిపల్ కార్పొరేషన్ ఎన్నికల్లో 46 డివిజన్ పాత పాల్వంచ నుండి కాంగ్రెస్ అభ్యర్థిగా విజయం సాధించిన కొత్వాల విమలాదేవి ని, ఆమె భర్త కొత్వాల శ్రీనివాసరావును ముస్లిం మైనార్టీ సోదరులు ఘనంగా సన్మానించారు. పాత పాల్వంచలోని కొత్వాల స్వగృహంలో బుధవారం ముస్లిం మైనార్టీ సోదరులు వారిని శాలువా, బొకేలతో సత్కరించారు. స్వీట్లు తినిపించారు. ఈ సందర్భంగా కొత్వాల మాట్లాడుతూ కార్పొరేషన్ ఎన్నికల్లో ముస్లిం మైనార్టీ సోదరులు కాంగ్రెస్ అభ్యర్థుల విజయానికి కృషి చేశారనీ, వారందరికీ కాంగ్రెస్ పార్టీ తరుపున ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ముస్లిం మైనార్టీ నాయకులు, సోదరులు, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ఏన్కూరు ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ద్వితీయ సంవత్సరం విద్యార్థులకు ఘన వీడ్కోలు



**సీకే న్యూస్ ప్రతినిధి ఇస్లావత్ నరసింహ ఏన్కూరు ఫిబ్రవరి 19 2026:** ఏన్కూరు ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ప్రథమ సంవత్సరం విద్యార్థులు ద్వితీయ సంవత్సరం విద్యార్థులకు ఘనంగా వీడ్కోలు సమావేశాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి నారాయణ, బసవమ్మ చారిటబుల్ ట్రస్టు ప్రతినిధి కే. కోటేశ్వరావు ముఖ్య అతిథిగా హాజరై విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడారు.


ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ సింహాచలం, వారి సతీమణి ధనలక్ష్మి విద్యార్థులకు భవిష్యత్తు లక్ష్యాలపై మార్గదర్శనం చేశారు. విద్యార్థులు మంచి విద్యాబుద్ధులతో పాటు నైతిక విలువలను అలవరచుకుని జీవితంలో ఉన్నత స్థానాలకు ఎదగాలని సూచించారు. 2025--26 విద్యా సంవత్సరంలో మంచి ఫలితాలు సాధించి కళాశాలకు, అధ్యాపక బృందానికి, తల్లిదండ్రులకు మంచి పేరు ప్రతిష్టలు తీసుకురావాలని ఆకాంక్షించారు.

అదేవిధంగా వచ్చే విద్యా సంవత్సరంలో కళాశాలలో అడ్మిషన్ల పెంపు కోసం ప్రతి విద్యార్థి కృషి చేయాలని సూచించారు. కళాశాలలో అందుబాటులో ఉన్న విద్యా సౌకర్యాలు, మౌలిక వసతుల గురించి విద్యార్థులకు వివరించారు.

ఈ కార్యక్రమంలో అధ్యాపకులు సుందర్, కృష్ణ ప్రసాద్, బాబులాల్, విజయలక్ష్మి, రామారావు, వెంకటేశ్వరరావు, లక్ష్మీ నరసింహారావు, రమాదేవి, కిషోర్ బాబు, రాజన్న, సాంబశివరావు, నవీన్, కవిత తదితరులు పాల్గొని విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడారు. అలాగే బోధనేతర సిబ్బంది లావణ్య, సుహాసిని కూడా హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# ఈ వీడ్కోలు కార్యక్రమం ఉత్సాహభరిత వాతావరణంలో సాగి విద్యార్థుల్లో ఆత్మవిశ్వాసాన్ని పెంపొందించేలా జరిగింది.

ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డిని సన్మానించిన.




**సి కె న్యూస్ వలిగొండ మండలం ప్రతినిధి బాలరాజు ఫిబ్రవరి 18.** బీసీ సంఘం అధ్యక్షుడు సాయిని యాదగిరి మున్సిపల్ ఎన్నికల్లో బీసీ వర్గాలకు ప్రాధాన్యత కల్పించి అవకాశం ఇచ్చినందుకు కృతజ్ఞతగా, బీసీ సంఘం అధ్యక్షుడు సాయిని యాదగిరి ఆధ్వర్యంలో కుంభం అనిల్ కుమార్ రెడ్డి ని ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యేకు శాలువా కప్పి ప్రత్యేకంగా అభినందనలు తెలిపారు.

బీసీ వర్గాల అభివృద్ధికి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి చేస్తున్న కృషి ప్రశంసనీయమని సాయిని యాదగిరి పేర్కొన్నారు. భవిష్యత్తులో కూడా బీసీలకు మరింత ప్రోత్సాహం అందించాలని కోరారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ, అన్ని వర్గాల అభివృద్ధే తన లక్ష్యమని, బీసీల సంక్షేమానికి ఎల్లప్పుడూ కట్టుబడి ఉంటానని హామీ ఇచ్చారు.

ఈ కార్యక్రమంలో పొద్దు ట్టూరు సర్పంచ్ దుబ్బా దానయ్య, ఎం ఆర్ పి ఎస్ జిల్లా నాయకుడు సలిగంజి భిక్షపతి,తదితరులు పాల్గొన్నారు.

# 9వ వార్డును అన్ని విధాలుగా అభివృద్ధి చేస్తాను..

9వ వార్డు ఓటర్లకు ప్రత్యేక ధన్యవాదాలు.

**సి కె న్యూస్ వలిగొండ మండలం ప్రతినిధి బాలరాజు ఫిబ్రవరి 18.** యాదాద్రి భువనగిరి జిల్లా పరిధిలోని సింగన్నగూడెం లో తొమ్మిదవ వార్డు కౌన్సిలర్ అభ్యర్థి గా



విజయం సాధించిన బొంతల నర్సింగ్ మీడియాతో మాట్లాడుతూ.


నా విజయానికి సహకరించిన 9వ వార్డు ఓటర్లు కు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపినారు.

ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి ద్వారా 9వ వార్డు లో ఎలాంటి సమస్యలు ఉన్న వార్డు అభివృద్ధికి నిధులు తెచ్చి అభివృద్ధి చేస్తానని.

9 వార్డు సభ్యులకు 24 గంటలు అందుబాటులో ఉంటానని మాట్లాడినారు.

ఈ సందర్భంగా మీడియా జిల్లా స్టాపర్ గోలనుకొండ బాలరాజు 9వ వార్డు కౌన్సిలర్ ను మర్యాదపూర్వకంగా కలుసుకొని ఘనంగా శాలువాతో సన్మానం చేసినారు.

# 12వ వార్డు ఓటర్లకు ప్రత్యేక ధన్యవాదాలు.




**సి కె న్యూస్ వలిగొండ మండలం ప్రతినిధి బాలరాజు ఫిబ్రవరి 18.** యాదాద్రి భువనగిరి జిల్లా పరిధిలోని పగిడిపల్లిలో 12వ మున్సిపల్ కౌన్సిల్ నెంబర్ గా విజయం సాధించిన తోటకూరి విజయలక్ష్మి వెంకటేష్ మీడియాతో మాట్లాడుతూ. నా గెలుపుకు సహకరించిన 12వ వార్డు ఓటర్లకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపినారు.

12వ వార్డు ఓటర్లకు 24 గంటలు అందుబాటులో ఉంటానని.

ఏ సమస్యనైనా నాకు చెప్పవచ్చునని.

12 వార్డు అభివృద్ధికి అన్ని విధాలుగా ఎమ్మెల్యే సహకారంతోటి ఏర్పాటు చేయిస్తానని.

12వ వార్డు ప్రజలకు ఓటర్లకు యువకులకు మీడియా ద్వారా ప్రత్యేక ధన్యవాదాలు తెలిపినారు.

12వ వార్డు కౌన్సిలర్ అభ్యర్థిగా గెలుపొందిన తొటకూరి విజయలక్ష్మి వెంకటేశును మీడియా జిల్లా స్టాపర్ గోలనుకొండ బాలరాజు శాలువాతో సన్మానం చేసినారు.


# తెలంగాణ తొలి ముఖ్యమంత్రి జన్మదిన వేడుకలు,

పోలంపల్లిలో బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో,



**పిబ్రవరి 18 సీ కే న్యూస్ చేగుంట :** చేగుంట మండలం పోలంపల్లి గ్రామంలో, మాజీ సర్పంచ్ కోండి మల్లేశం అధ్యక్షతన బిఆర్ఎస్ పార్టీ అధినేత కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు పుట్టినరోజు వేడుక ఘనంగా నిర్వహించడం జరిగింది ఈ యొక్క కార్యక్రమంలో పోలంపల్లి బిఆర్ఎస్ పార్టీ గ్రామ సభ్యులు టిఆర్ఎస్ పార్టీ యూత్ సభ్యులు భారీ ఎత్తున పాల్గొని తెలంగాణ నినాదాలతో గ్రామంలో ఆనందోత్సవంతో కారణజన్ముడు జన్మదిన వేడుకలు నిర్వహించారు,

# పెబ్బేరు మున్సిపాలిటీ రాష్ట్రంలోనే ఆదర్శ మున్సిపాలిటీగా తీర్చిదిద్దుతాం...







ఓడిపోయిన కౌన్సిలర్లు అధైర్యం వద్దు...

కౌన్సిలర్లతో సమానంగా ప్రాధాన్యత ఉంటుంది...

ఎమ్మెల్యే మేఘారెడ్డి, డీసీసీ అధ్యక్షులు శివసేనారెడ్డి

**పెబ్బేరు ఫిబ్రవరి18 (సి కే న్యూస్)** మున్సిపాలిటీ చైర్మన్ గా ఎన్నికైన అక్కి శ్రీనివాస్ గౌడ్ వైస్ చైర్మన్ సుమిత్ర ఎల్లారెడ్డి బుధవారం బాధ్యతలు స్వీకరించారు. ముఖ్య అతిథులుగా ఈ పాల్గొన్న ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి, డీసీసీ అధ్యక్షులు శివసేనారెడ్డి శాలువాతో.. సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. పెబ్బేరు మున్సిపాలిటీ రాష్ట్రంలోనే ఆదర్శ మున్సిపాలిటీగా మార్చితాం అన్నారు. గత ప్రభుత్వ హయాంలో మున్సిపాలిటీ అభివృద్ధికి నోచుకోలేదని తెలిపారు. అదేవిధంగా నియోజకవర్గంలో అభివృద్ధి పనులు శరవేగంగా జరుగుతున్నాయన్నారు. ఏ సమస్య ఉన్న తాను అందుబాటులో ఉంటూ పరిష్కరిస్తానని వెల్లడించారు.

ఇటీవల జరిగిన మున్సిపల్ ఎన్నికల్లో ఓటమిపాలైన కాంగ్రెస్ పార్టీ కౌన్సిలర్ అభ్యర్థులు ఎవరు అధైర్య పడకూడదని, ప్రస్తుతం గెలిచిన కౌన్సిలర్లతో పాటే మీకు ప్రాధాన్యత ఉంటుందని వనపర్తి శాసనసభ్యులు తూడి మేఘారెడ్డి,డీసీసీ అధ్యక్షుడు శివసేనరెడ్డి పేర్కొన్నారు.బుధవారం పెబ్బేరు మున్సిపాలిటీ చైర్మన్ గా బాధ్యతలు చేపట్టిన అధ్యక్షులు శ్రీనివాస్ గౌడ్ ఉపాధ్యక్షులు సుమిత్ర ఎల్లారెడ్డిని వారు పెబ్బేరు మున్సిపల్ కార్యాలయంలో సన్మానించి అభినందించారు.చైర్మన్ వైస్ చైర్మన్ బాధ్యత స్వీకరణ కార్యక్రమంలో భాగంగా పట్టణంలో అన్ని వార్డుల నుంచి కాంగ్రెస్ పార్టీ శ్రేణులు పెద్ద ఊరేగింపును నిర్వహించారు.మొదట ఊరేగింపునకు హాజరైన ఎమ్మెల్యే మేఘారెడ్డి, డీసీసీ అధ్యక్షులు శివసేనారెడ్డి లను వారు గజమాలతో సత్కరించి పూల వర్షం కురిపిస్తూ బాణాసంచా కాల్చుతూ డప్పు వాయిద్యాల మధ్యన నృత్యాలు చేస్తూ ఘనంగా స్వాగతం పలికారు.ఈ సందర్భంగా సుభాష్ చౌరస్తా నుంచి మున్సిపల్ కార్యాలయం వరకు చేపట్టిన భారీ ర్యాలీలో కాంగ్రెస్ పార్టీ శ్రేణులు ఎంతో ఉత్సాహంగా పాల్గొని కోలాహలంగా బయలుదేరారు.మహిళలు ఉత్సాహంగా నృత్యాలు చేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ...కాంగ్రెస్ పార్టీ తరపున బీ ఫామ్ పంపింది ఎన్నికల బరిలో నిలిచిన అభ్యర్థులందరిని పెబ్బేరు పట్టణ ప్రజలు ఎంతగానో ఆదరించారనీ...దాంతో పెబ్బేరు మున్సిపాలిటీ చైర్మన్ గా అక్కి శ్రీనివాస్ గౌడ్,వైస్ చైర్మన్ గా సుమిత్ర ఎల్లారెడ్డి పదవి బాధ్యతలు చేపట్టారని వారు పేర్కొన్నారు.కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చాక ఎన్నో సంక్షేమ పథకాలు చేపట్టి పల్లెలను పట్టణాలను పూర్తిస్థాయిలో అభివృద్ధి చేస్తుందని వారు అన్నారు.పెబ్బేరు పట్టణానికి సంబంధించిన 30 పడకల ఆసుపత్రి, రోడ్డు విస్తరణ, సంత స్థల వివాదం, సీసీ రోడ్లు, వీధిలైట్లు, లాంటి అనేక మౌలిక వసతులపై దృష్టి సారించి కేవలం సంవత్సరంలో పట్టణాన్ని పూర్తిస్థాయిలో అభివృద్ధి చేస్తామన్నారు.కార్యక్రమంలో నూతనంగా ఎన్నికైన కౌన్సిలర్లు,మాజీ కౌన్సిలర్లు, పెబ్బేరు పట్టణ కాంగ్రెస్ పార్టీ నాయకులు, మండల నాయకులు, మహిళలు, కార్యకర్తలు యువకులు, పెద్దలు పార్టీ శ్రేణులు తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు

# వలిగొండ మండల పరిధిలోని లబ్ధిదారులకు కల్యాణ లక్ష్మి షాది ముబారక్ చెక్కులు అందజేసిన ఎమ్మెల్యే



సి కె న్యూస్ మండలం ప్రతినిధి బాలరాజు ఫిబ్రవరి 18.

యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల కేంద్రంలో రైతు వేదిక దగ్గర ఎమ్మెల్యే పాల్గొని మండల పరిధిలోని లబ్ధిదారులకు 54 మంది లబ్ధిదారులకు కళ్యాణ లక్ష్మి షాదీ ముబారక్ చెక్కులు ఎమ్మెల్యే స్వయంగా అందజేసినారు మీడియాతో మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వంలో కాంగ్రెస్ పరిపాలనలో రేవంత్ రెడ్డి సమక్షంలో పేదవారికి అనేక సంక్షేమ పథకాలు అందజేయడమే ఇందిరా పాలన అని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు ఎన్ ఎస్ సి ఐ కార్యకర్తలు కాంగ్రెస్ కార్యకర్తలు రెవెన్యూ సిబ్బంది జిల్లా అధికారులు పాల్గొన్నారు.